తొలి సమయం
శుక్రవారం , 3 - 4 -2026

## కొల్లాపూర్ వయా నంద్యాల రైల్వే లైన్ మంజూరు చేయాలి



**తొలి సమయం, వనపర్తి, ఏప్రిల్ 02**

గద్వాల , డోర్నకల్ రైల్వే లైన్ సిగ్నల్ జడ్చర్ల వయా నాగర్ కర్నూల్ కొల్లాపూర్ నంద్యాల వరకు రైలు కొల్లాపూర్ ప్రాంత ప్రజల డిమాండ్ ఇటీవల కేంద్ర ప్రభుత్వం గద్వాల వయా వనపర్తి, నాగర్ కర్నూల్ , కల్వకుర్తి, నుంచి డోర్నకల్ వరకు కొత్త రైల్వే లైన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో కొల్లాపూర్ ప్రాంత ప్రజలు రైల్వే లైన్ కోసం డిమాండ్ చేస్తున్నారు. గద్వాల డోర్నకల్ రైల్వే లైన్ కోసం ప్రయత్నం చేసిన భారతీయ జనతా పార్టీ నాయకులు వెంటనే జడ్చర్ల నుంచి వయా నాగర్ కర్నూల్ కొల్లాపూర్ మీదుగా నంద్యాల వరకు రైల్వే లైను మంజూరు చేయించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్ చేస్తుంది. ఇప్పటికే కొల్లాపూర్ ప్రాంతంలో 167 వ జాతీయ రహదారి తో పాటు సోమశిల సిద్దేశ్వరం వంతెనపైన కేబుల్ బ్రిడ్జి నిర్మాణం చేస్తూ ఆంధ్ర తెలంగాణ రెండు రాష్ట్రాల ప్రజలకు తిరుపతి నుంచి హైదరాబాద్ వరకు రాకపోకలు కొనసాగే విధంగా చేపడుతున్న ఈ జాతీయ రహదారి పనులు పూర్తి అవుతున్న నేపథ్యంలో మరికొద్ది రోజుల్లో సోమశిల సిద్దేశ్వరం బ్రిడ్జి పనులు కూడా ప్రారంభం అవుతున్నాయని అందుకోసం జాతీయ రహదారితో పాటు ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక రైల్వే లైన్ మంజూరు కోసం బిజెపి పార్టీతో పాటు రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి రైల్వే లైన్ కోసం వెంటనే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జడ్చర్ల నుంచి రైలును ప్రవేశపెట్టాలని రైల్వే లైన్ కోసం అన్ని రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా పోరాటం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు ఫయాజ్ డిమాండ్ చేశారు. ఈ ప్రాంతం ఎంతో కాలం నుంచి వలసలకు ఎడారిగా జీవనోపాధి లేక ఈ ప్రాంత ప్రజలు ఉపాధి లేక వ్యాపార పరంగా అన్ని రంగాలలో కొల్లాపూర్ ప్రాంత ప్రజలు నాగర్కర్నూల్ జిల్లా ప్రజలు వెనుకబడి పోతున్నారని అందుకే నాగర్ కర్నూల్ నుంచి కొల్లాపూర్ వయా నంద్యాల వరకు రైల్వే లైన్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని అన్నారు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన రైల్వే లైన్ మంజూరు కోసం అన్ని పార్టీలతో పాటు కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందుకు రావాలని సిపిఐ పార్టీ నాయకులు కోరుతున్నారు.

## పారాక్వాట్ గడ్డిమందుపై నిషేధం అమలు





**తొలి సమయం కొత్తగూడ 02 ఏప్రిల్ 2026**

రాష్ట్రవ్యాప్తంగా పారాక్వాట్ () గడ్డిమందుపై ప్రభుత్వం విధించిన నిషేధం 31 మార్చి నుంచి అమల్లోకి వచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మలిక్ తెలిపారు. అధిక విషతత్వం కలిగిన ఈ రసాయనం రైతులు మరియు వ్యవసాయ కార్మికుల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.నిషేధ కాలంలో పారాక్వాట్ గడ్డిమందు విక్రయం, నిల్వ, వినియోగం పూర్తిగా నిషేధం చేయబడిందని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాలను డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని, ఉల్లంఘనలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు సురక్షితమైన ప్రత్యామ్నాయ కలుపు నివారణ పద్ధతులను అనుసరించాలని సూచించారు. ఈ సందర్భంగా గూడూరు మండలానికి చెందినఎరువుల,పురుగుమందుల డీలర్లు సమావేశంలో పాల్గొన్నారు.

# వనపర్తిలో వార్డుల యందు వార్డు సభలు నిర్వహించడం జరిగింది

**తొలి సమయం, వనపర్తి ఏప్రిల్ 02**

వనపర్తి పట్టణం నందు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక అమలులో భాగంగా వివిధ వార్డుల యందు వార్డు సభలు నిర్వహించడం జరిగింది. ఇట్టి వార్డ్ సభలలో మొదట తెలంగాణా గీతం మరియు ముఖ్యమంత్రి గారి సందేశం వినిపించి రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు దగ్గరగా ఉన్న అనేక సంక్షేమ పథకాలు అనగా 1) ఇందిరమ్మ ఇల్లు 2) మహాలక్ష్మి 3) గృహ జ్యోతి 4) చేయూత పెన్షన్ 5) ఇందిరమ్మ చీరల పంపిణీ 6) మహిళా సంఘలకు వడ్డీ లేని రుణాలు 7) మహిళా సంఘలకు బ్యాంకు లింకేజ్ ల ద్వారా రుణాలు, 8)కళ్యాణ లక్ష్మి, శాధి ముభారాక్ 9) రేషన్ కార్డులు, వివిధ అభివృది పనులు గౌరవ ముఖ్యమంత్రి గారు తెలంగాణ ప్రజలకు సంక్షేమ పలాలు అందిచుచున్నారు అని మరియు భవిష్యత్తులో చేపటబోయే పథకాలు,1) ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం 2) ఇంటర్మీడియట్ వరకు అల్పహార పథకం 3) ఇంతర్మిడియట్ వరకు మధ్యాహ్న బోజన పథకం 4) దివ్యన్గులైన ఇంతర్మిడియట్ విద్యార్థులకు వెహికిల్స్ పథకాల గురుంచి



ప్రజలకు వివరించడం జరిగింది. వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కొరకు వార్డు కౌన్సిలర్లు అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మునిసిపాల్ కార్యాలయంలో జరిగిన వార్డ్ సభ నందు గౌరవ శ్రీమతి ఎం. మాధవి చైర్పర్సన్ గారు, ఎన్. వెంకటేశ్వర్లు మునిసిపాల్ కమిషనర్ గారు మరియు ప్రైమరీ స్కూల్ నాగవరం నందు జరిగిన వార్డ్ సభ నందు గౌరవ జి . మధుసూదన్ గౌడ్ వైస్ చైర్మెన్ గారు మరియు వివిధ వార్డులలో



కౌన్సిలర్స్, జూనియర్ అసిస్టెంట్స్, వార్డ్ ఆఫీసర్స్, అధికారులు, సూపర్ వైజర్లు స్వయ సహాయక సంఘల సభ్యులు, ఎన్,జి,ఓ లు ప్రజలు పాల్గొని వార్డులలోని సమస్యలను పరిస్కరించవలసినదిగా అభివృది పథకాలు అర్హులు అయిన పేద ప్రజలకు అందే విధంగా అధికారులు పని చేయాలని సూచించడం జరిగింది కమీషనర్ వనపర్తి మునిసిపాలిటి.

# వనపర్తిలో పాపన్న విగ్రహావిష్కరణ చేస్తాం!!

**తొలి సమయం, వనపర్తి ఏప్రిల్ 02**

సర్దార్ పాపన్న వర్ధంతి సభలోజిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్ వెల్లడ బహుజనుల ఆశాజ్యోతి గౌడ కులస్తుల ఆరాధ్య దైవం పాపన్న బహుజన నాయకుడు రాజ్యాధికార స్థాపన కోసం ప్రాణాలను త్యాగం చేసిన గౌడ ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల కోసం త్యాగాల కోసం సిద్ధాంతాల కోసం ఐకమత్యంగా బహుజన లోకం కృషి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం బహుజన చక్రవర్తి తెలంగాణ చత్రపతి శివాజీ సర్దార్ సర్వాయి పాపన్న ఆత్మ బలిధాన్ 316వ వర్ధంతి కార్యక్రమం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ముందు ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం సాధ్యమైనంత త్వరగా ఆవిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఎంతో కాలం నుంచి ఆవిష్కరణకు నోచుకోని మహనీయుని విగ్రహాన్ని నెల రోజుల వ్యవధిలో ఆవిష్కరిస్తామని ఇందుకోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బహుజనలోకం సహకరించాలని సూచించారు. అంతేకాక ఆయన పోరాట ఫలితం వల్లనే ప్రస్తుత రాజకీయాలలో ఎంతోమంది గౌడ సోదరులు వివిధ రాజకీయ పదవులు అనుభవిస్తున్నారని ఆ విషయం గుర్తుపెట్టుకోవాలని ఆ దిశలో ప్రతి ఒక్క గౌడ కులస్తుడు సర్దార్ పాపన్న ఆశయాలను ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని పిలుపు నిచ్చారు. గోల్కొండ కోటను జయించిన గొప్ప మహనీయుడు సర్దార్







పాపన్న నిజాం నవాబులను, జాగీర్దార్లు జమీందారులను తరిమికొట్టి మొత్తం 20 కోటలను జయించిన చరిత్ర ఆయనకు దక్కిందని అన్నారు. అనంతరం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్ మాదిగ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా మన ఓటు మన రాజ్యం అనే సంకల్పంతో రాజ్యాధికారం కోసం రాజ్యాంగాన్ని రచించి అనేక పుస్తకాలను మేధాశక్తిని జ్ఞానాన్ని విజ్ఞానాన్ని ఈ దేశ ప్రజలకు అందించిన గొప్ప మహనీయుని పుణ్యఫలమే నేడు రాజకీయాలలో సామాజికంగా బహుజనలు ముందుకు సాగుతున్నారని అదేవిధంగా సర్దార్ సర్వాయి పాపన్న చేసిన పోరాటం ఆయన త్యాగఫలం ఎప్పటికీ మరపురాని విషయమని అన్నారు. 20 కోటలను జయించి గోల్కొండ కోట పైన బహుజన జండా ఎగరవేసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న ముస్లిం రాజులను ఓడించిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. బహుజన జాతిలో కులానికి ఒకరు చొప్పున సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని తన సైన్యంతో ఆయన పోరాటానికి కొనసాగించారని ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమంలో జిల్లా గీతా పారిశ్రామిక సంఘం సొసైటీ అధ్యక్షుడు రామసాయం గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, గౌడ సంఘం నాయకుడు సురేష్ గౌడ్, ప్రజా వాగేయకారుడు కళాకారుడు గాయకుడు రాజారాం ప్రకాష్, తో పాటు గౌడ సోదరులు కృపానందం గౌడ్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మచారి, మున్సిపల్ కౌన్సిలర్ క్రాంతి గౌడ్, గౌడ సంఘం నాయకులు కృష్ణయ్య గౌడ్, బి నరేందర్ గౌడ్, రాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శరవంద తదితరులు పాల్గొన్నారు.


# ప్రాణ రక్షణకు బావురుగొండ పంచాయతీ కఠిన నిర్ణయం

### - హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనదారులకు గ్రామంలో ప్రవేశం నిషేధం




**తొలి సమయం కొత్తగూడ 02 ఏప్రిల్ 2026**

ప్రజల ప్రాణ భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని వినూత్నమైన, ఆదర్శప్రాయమైన నిర్ణయం తీసుకుంది. ఇకపై




గ్రామ పొలిమేర దాటి లోపలికి వచ్చే ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ఉండాలని గ్రామ పాలకవర్గం స్పష్టం చేసింది. హెల్మెట్ లేకుండా గ్రామంలోకి ఎవరినీ అనుమతించబోమని బావురుగొండ సర్పంచ్ ముడిగె వీరభద్రమ్మ తెలిపారు.గ్రామంలో ఇటీవల పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వివరించారు. “ఊరి పొలిమేర దాటి వెళ్లేటప్పుడు మీరు క్షేమంగా వెళ్లాలని కోరుకునేది మీ ఊరు తిరిగి వచ్చేటప్పుడు మీరు సురక్షితంగా రావాలని ఎదురుచూసేది మీ కుటుంబం. ఒక చిన్న నిర్లక్ష్యం, ఒక నిమిషం హెల్మెట్ లేకపోవడం ఒక నిండు కుటుంబాన్ని విషాదంలోకి నెట్టివేయవచ్చు” అని ఆమె భావోద్వేగంగా పేర్కొన్నారు.పోలీసులు ప్రచారం చేస్తున్న ‘అరీవ్ అలైవ్ స్ఫూర్తితో ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నామని, గ్రామానికి చెందినవారు మాత్రమే కాకుండా గ్రామానికి వచ్చే అతిథులూ ఈ నియమాన్ని తప్పనిసరిగా పాటించాలని పంచాయతీ



కోరింది. ఇది కేవలం నియమం కాదని, ప్రతి ఇంటి దీపం ఆరిపోకూడదనే బాధ్యతతో తీసుకున్న చర్య అని ఆమె స్పష్టం చేశారు.ఈ నిర్ణయాన్ని గ్రామ యువత, పెద్దలు స్వాగతిస్తూ హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు వస్తున్నారు. రోడ్డు భద్రతపై సామూహిక బాధ్యతను గుర్తుచేస్తూ, “హెల్మెట్ ధరించండి మీ కోసం ఎదురుచూస్తున్న మీ బిడ్డల నవ్వుల కోసం ప్రాణాలను కాపాడుకోండి” అనే సందేశాన్ని గ్రామ పంచాయతీ ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తోంది.ప్రాణ రక్షణే లక్ష్యంగా తీసుకున్న ఈ నిర్ణయం ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలవాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.